ప్రజల ముంగిటే సుపరిపాలన

నార్సింగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రేఖయాదగిరి

మణికొండ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలు, మున్సిపాలిటీలు పెరగటంతో పాటు పటిష్ట మైన చట్టాలను అమలు చేస్తుండటం, వార్డు స్థాయిలోనే అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేస్తుండటంతో ప్రజల ముంగిటనే సుపరిపాలన కొనసాగుతున్నదని నార్సింగి మున్సిపల్ చైర్మన్ డి.రేఖయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్, కమిషనర్ ఎ.సత్యబాబులు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, నార్సింగి మున్సిపాలిటీగా ఏర్ప డిన తర్వాత ప్రజలకు రూ. కోట్ల నిధులతో అనేక అభి వృద్ధి పనులను చేపట్టడంతో వారికి అనేక సౌకర్యాలు ఏర్పడ్డాయన్నారు. ప్రజలకు సత్వర సేవలను అందించా లనే ఉద్దేశంతో అనేక చట్టాలను తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్, అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సుపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ముష్కి చెరువు వద్ద క్లీనింగ్ చేస్తున్న వలంటీర్లు

చెరువులను పరిరక్షిద్దాం

మణికొండ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా చెరువుల పరిసరాలను శుద్ధి చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ చిన్న చెరువు, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ముష్కి చెరువుల వద్ద స్థానిక ధృవాన్ష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యాక్సిస్ బ్యాంక్ ఉద్యోగులు చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదా రాన్ని తొలగించారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ డైరెక్టర్ ఫరీదా టంపల్, బయోడైవర్సిటీ అవార్డు గ్రహీత శాంతిభూషన్ ఈ కార్యక్రమాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరు వులు, వాగులు పరిశుభ్రంగా ఉంటే వారి పరిస రాలలో అనేక జీవరాశులు జీవిస్తాయన్నారు. ప్రతి జీవరాశి మనుగడకు నీరే ప్రధానమని, నీటికి నెల వులుగా ఉండే వాటిని పరిరక్షించి భవిష్యత్ తరా లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో ధృవాన్ష్ సంస్థ ప్రతినిధి మధుశిక చౌదరి, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ఛైర్మన్ జన్మదిన వేడుకలు



పేదలకు అన్నదానం చేస్తున్న సతీష్‌కుమార్ తదితరులు



మహిళలకు చీరలు అందజేస్తున్న నరేందర్‌ముదిరాజ్ అభిమానులు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ ఛైర్మన్ కె.న రేందర్‌ముదిరాజ్ జన్మదినోత్సవం సందర్భంగా శివ సూపర్ మార్కెట్ ఎండీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వెయ్యి మందికి మహాఅన్న దానం, మహిళలకు చీరలు పంచిపెట్టారు. నగరం లోని బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ముందు చేప ట్టిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున రోగుల బం ధువులు, ప్రయాణికులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ చైర్మన్ కె.నరేందర్‌ముదిరాజ్‌కు అనేక మంది ఆయన అభిమానులు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా నాయకునిగా మరిన్ని ఉన్నత పదవులు పొం ది మరింత మందికి సేవ చేయాలని వారు ఆకాం క్షించారు.

రుణ దరఖాస్తుల గడువును మరింత పెంచాలి



సదాల శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్: చేతి వృత్తిదారులు రుణాలు పొందేందుకు ప్రభుత్వం మరిం త గడువు పెంచాలని వైఎస్‌ఆర్ తెలం గాణ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ సదాల శ్రీని వాస్‌రెడ్డి కోరారు. శనివారం శివరాంప ల్లిలోని పార్టీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ, దరఖాస్తుతో పాటు వివిధ గుర్తింపు పత్రాలను అందించాలని సంబంధిత అధికారులు కోరుతున్నారని, ఆ పత్రాల కోసం తప్పనిసరిగా పది రోజుల వ్యవధి పడు తున్నదన్నారు. ప్రభుత్వం ఈ నెల 20 వరకే గడువు ఇచ్చిందని, గడువును నెల రోజుల పాటు పెంచాలని డిమాండ్ చేశారు. కేవలం 15 చేతి వృత్తిదారులకే రుణాలు అందిస్తుందని మరికొంత మం దికి అందించాలన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని గడువు పెం చడంతో పాటు మరిన్ని కులాలను జాబితాలో చేర్చాలన్నారు.

రాజేంద్రనగర్‌లో సినిమా ప్రారంభం



క్లాప్ కొడుతున్న నిర్మాత దయానంద్‌గౌడ్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌కు చెం దిన గజగౌనీ దయానంద్‌గౌడ్ నిర్మి స్తున్న జయరాజ్ సినిమా ప్రారంభో త్సవం శనివారం రాజేంద్రనగర్‌లో జరిగింది. డైరెక్టర్ మదన్ లింగాల దేవుడి పత్రాలపై తొలిషాట్‌ను చిత్రీక రించగా, నిర్మాత దయానంద్‌గౌడ్ క్లాప్ కొట్టారు. ఈ సినిమాలో హీరోగా మదన్‌బాబ్, హీరోయిన్‌లుగా జమునా, కవితరాజ్‌పుత్‌లు నటిస్తుం డగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా దుర్గా బహదూర్ వ్యవహరించనున్నారు.

కోట బోనాలు రాష్ట్రానికి తలమానికం

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలు తెలంగాణ రాష్ట్రా నికి తలమానికం లాంటివని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన వివిధ పార్టీల నాయకులతో కలిసి కోటలో బోనాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల నిర్వహణకు తానెప్పుడూ ముం దుంటానన్నారు. బోనాల ఏర్పాట్ల నిర్వహణ కోసం తాను వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్నాని ఆయన అన్నారు. అందరి సహకారంతోనే బోనాలు విజయవం తమవుతున్నాయని, ముఖ్యంగా వివిధ శాఖల అధికా రులు కష్టపడి బోనాలను ప్రశాంతంగా జరిగేలా చూస్తు న్నారని ఆయన అన్నారు. కోట బోనాలు తెలంగాణలో మతసామరస్యానికి అద్దంపడుతాయని, స్థానిక ముస్లిం సు బోనాల నిర్వహకులతో పాటు అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సైతం ఎంతగానో సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్వాన్ ఇన్‌చార్జి టి. జీవన్ సింగ్, జలమండలి డీజీఎం ఖాజా జౌహర్ అలీ, గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవార్ల వృత్తిపని సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి, మహంకాళి ఆలయ పూజారి సురేష్ చారి, శ్రీకాంత్ చారి, మజ్లిస్ నాయకుడు బదర్ ఉద్దీన్, శివశంకర్ తదితరులున్నారు.

పాఠశాల భవనం ప్రారంభం

శంషాబాద్ రూరల్: మండలంలోని పిల్లోనిగూడలో కొత్తగా నిర్మించిన పాఠశాల భవనాన్ని శనివారం సర్పంచ్ బుచ్చమ్మ ప్రారంభించారు. రౌండ్ టేబుల్ ఇండియా (లేడీస్ సర్కిల్) సంస్థ ఆధ్వర్యంలో నాలుగు తరగతి గదుల నిర్మాణంతో ఈ భవనాన్ని నిర్మించారు. గ్రామంలో పాఠ శాల భవనం నిర్మాణానికి సహకారం అందించినందుకు సంస్థ ప్రతినిధులను సర్పంచు అభినందించారు. విద్యా ర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొత్త భవనాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ అభిషేక్ దనుక, సభ్యులు మయూరి దనుక, అనుప్‌గోయల్, కిరణ్ పాస్వాల్, రోషిని ఆడికా, సందీప్‌రెడ్డి, నిషిమ, జోగర్, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, ఉపసర్పంచు కృష్ణ, వార్డు సభ్యులు సుధాకర్, భాగమణి, అనుసూయ, తదితరులు పాల్గొన్నారు.




పిల్లోనిగూడలో పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బుచ్చమ్మ

నేడు మజ్లిస్‌లో పలువురి చేరిక

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు ఆదివారం మజ్లిస్ పార్టీలో చేరనున్నారని రాజేంద్రనగర్ డివి జన్ మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ వెల్లడించారు. శనివారం సాయంత్రం రాజేంద్రనగర్‌లోని మజ్లిస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ, రాజేంద్రనగర్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద సాయంత్రం 5 గంటలకు నిర్వ హించే కార్యక్రమంలో ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్, సీనియర్ నాయకులు నవాజ్ ముంతాజ్ సమక్షంలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ అను చరులతో మజ్లిస్‌లో చేరతారన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా కార్యక్ర మాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

వ్యక్తి అదృశ్యం



నరేష్

శంషాబాద్ రూరల్: ఇంటి నుంచి బయ టకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్ కథనం ప్రకారం...చౌదరిగూడకు చెం దిన ముచ్చింతల్ నరేష్(35) అనారో గ్యంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ నెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అన్ని చోట్ల వెతికినా నరేష్ ఆచూకీ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం పోలీ సులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోల్కొండ కోటలో ప్రత్యేక పూజలు

గోల్కొండ: గోల్కొండ కోట బోనాలు తెలంగాణ షాన్ అని కార్వాన్ బీఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి. జీవన్ సింగ్ అన్నారు. ఈనెల 22వ తేదీ నుం చి ప్రారంభం కానున్న గోల్కొండ కోట బోనాల జాతర ఉత్సవాల సందర్భం గా గోల్కొండ కోటలో అమ్మవార్లకు జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈసారి గతంలో కంటే భారీ ఎత్తున బోనాలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బోనాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీ లించడానికి ప్రత్యేక కమిటీని వేస్తు న్నట్లు ఆయన తెలిపారు. వృత్తిపని సం ఘం అధ్యక్షుడు బి. సాయిబాబాచారి, పూజారి సురేష్ చారి, వివిధ రకాల వృత్తిపనివారు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్: కాటేదాన్ పారిశ్రామికవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మ తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఏర్పడుతుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ సంజీవయ్య తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని మురళీహోటల్, శ్రీరామ్‌నగర్, సిటిజన్ కాంటా, రవిపుడ్ విద్యుత్ ఫీడర్, నేతాజీనగర్ విద్యుత్ ఫీడర్ తది తర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయం త్రం 5 గంటల వరకు కోత ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బం దికి సహకరించాలని కోరారు.

ఘనంగా ఆలయ పునః ప్రారంభోత్సవం

శంషాబాద్ రూరల్: మండలంలోని పోశెట్టిగూ డలో వీరాంజనేయ స్వామి ఆలయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరు గుతున్నాయి. ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, ఉపసర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దొనాక ర్‌గౌడ్, డైరెక్టర్ మోహన్‌రావు, నాయకులు బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ధన్ పాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరి ధిలోని అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నంబర్ 13లో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి, లక్ష్మణ, హనుమత్‌సమేత దేవాలయం లో ఆదివారం నుంచి బుధవారం వరకు యం త్ర, విగ్రహ, ధ్వజస్తంభ, విమాన శిఖర ప్రతిష్ఠా పన పూజలను నిర్వహిస్తున్నట్టు టౌన్‌షిప్ వా సులు తెలిపారు. దివంగత లక్ష్మీదేవి, సుబ్బారా యుడు జ్ఞాపకార్థం వారి కుమారుడు వడిశెట్టి నా గరాజు, శ్రీదేవి దంపతులు ఆలయాన్ని నిర్మిం చారని, శనివారం నుంచి హోమాలు, పూజలు కొనసాగుతాయని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

జగదాంబ ఆలయ కమిటీ ఛైర్మన్‌గా రాకేష్ తివారీ



చార్మినార్: సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్‌గా రాకేష్ తివారీ ఏకగ్రీవంగా నియమితుల య్యారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా కమిటీ నియామకాలు యథావిధిగా లాంఛనప్రాయం గా పూర్తయ్యాయి. ఆలయ కమిటీ వైస్ చైర్మ న్‌గా టి.అరవింద్ కుమార్, అధ్యక్షుడిగా ఎ.సుదర్శన్, ఉపాధ్యక్షులుగా వరద రాజ్, శ్రీరాములు చారి, సలహాదారులుగా రంజిత్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ తివారీ, కోశాధికారిగా ఎ.వేణుగోపాల్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా శశాంక్ తివారీ, నర్సిం హ, విక్రం, గౌతం పాండే, నితిన్, ప్రవీన్‌కు మార్, రఘు తదితరులు నియమితులైనట్లు చైర్మన్ రాకేష్ తివారీ తెలిపారు.

వైభవంగా నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న ఆలయ అధ్యక్షుడు ఆదర్ల మహేశ్, జ్యోతి దంపతులు

గౌలిపురా: గౌలిపురా సీబీ క్వార్టర్స్‌లోని నల్ల పోచమ్మ ఆలయం 7వ వార్షికోత్సవాన్ని శని వారం వైభవంగా నిర్వహించారు. శనివారం లక్ష్మీ గణపతి దుర్గ హోమాన్ని ఆలయ అధ్య క్షుడు ఆదర్ల మహేశ్, జ్యోతి దంపతులు, రవి దంపతులు నిర్వహించారు. ఈ హోమంలో కొడి సురేందర్, దయానంద్, నాగరాజు, సుధీర్, సాయి, సూచిత్, అఖిల్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

NOTICE is hereby given to public at large that the "Schedule Property" referred hereunder, is proposed/offered to sale to Mr. Pavan and/or others; in part and/or full, by its registered title holder cum legal owner i.e. **Mr. Varkala Ashok** ("Owner"); and the Owner claims that he has absolute freehold and marketable legal title/right with possession, over the said 'Scheduled Property', as he duly acquired the said scheduled property vide registered Sale Deed bearing document no. 12165 of 2019 at SRO Chevella; In this context, any person(s) or institution(s) or department(s) or authority, having or claiming any right, title, claim, demand or estate interest in respect of the said scheduled property or to any part thereof by way of sale, exchange, mortgage, let, lease, lien, charge, maintenance, license, gift, inheritance, share, possession, easement, trust, bequest possession, assignment, public or non-public utility development proposal, or encumbrance of whatsoever nature or otherwise are required/ called upon to convey their objection/s in writing at the address mentioned below, within seven (7) days from issuance of this notice, along with all supporting documents relating to such claim, failing which it shall be presumed that there is/are no claim(s) and such claim(s) if any, shall be considered to be waived and abandoned in respect of the 'Scheduled Property' and the proposed sale shall be completed.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the Farm Land comprised in part Survey Nos. 304/AA/2 & 305/AA/2, bearing Farm No. NC-15 & NC-16 to an extent of 1110 Sq. Yards in Nature City, Situated in Sriram Nagar Village, Moinabad Mandal, RR District, Telangana State, with following boundaries: North Internal Rod South Farm No. 14 East Internal Road West Farm No. NC-1, NC-2

Sd/- Advocate Kiran Kumar U
M/s. LAWGCAL ASSOCIATES,
C/o. Flat No. 80/7, LIG, 4th Phase,
KPHB Colony, Kukatpally, Hyderabad,
T.S., PIN- 500072, Mobile: 7842450687;
Email: kumarkullb@gmail.com



